# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 43 పేజీలు - 6 సోమవారం 06 జనవరి 2025


## ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్, ఒక పోలీస్ మృతి

**- ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో ఎదురుకాల్పులు**

**తొలిఅక్షరం/దాంతెవాడ(ఛత్తీస్‌గఢ్):** ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతంలో భద్రత బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సలైట్లు మరణించినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు ఆదివారం వెల్లడించారు. ఆ కాల్పుల పోరులో జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) హెడ్ కానిస్టేబుల్ కూడా మరణించినట్లు ఆయన తెలియజేశారు. నారాయణ్‌పూర్, దాంతెవాడ జిల్లాల సరిహద్దులో దక్షిణ అబూర్ఝ్‌బాడ్‌లోని ఒక అడవిలో డిఆర్‌జి, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) సంయుక్త బృందం నక్సలైట్ వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు శనివారం సాయంత్రం కాల్పుల పోరు చోటు చేసుకుందని పోలీస్ అధికారి వివరించారు.






# ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలిచ్చాం..

**● ఇది దేశంలోనే రికార్డు: సిఎం రేవంత్**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తర్వాత ఏడాదిలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదని.. తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని చెప్పారు. ఆదివారం ప్రజాభవన్‌లో సివిల్స్ మెయిన్స్ కు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన 20 అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సీఎం రేవంత్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణలోనే ఎక్కువ అన్యాయం జరిగిందనే పరిస్థితి ఏర్పడింది. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం. తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు" అని పేర్కొన్నారు.




## రైతు భరోసా కోసం దరఖాస్తు అవసరం లేదు: డిప్యూటీ సిఎం భట్టి

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** రైతు భరోసాపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని భట్టి తెలిపారు. సాగుకు యోగ్యమైన భూమికి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లో కేసీఆర్ ముంచినా సరిదిద్దుకుంటూ పోతున్నామని, రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామన్నారు.భూమి లేని రైతు గురించి ఎప్పుడైనా కేటీఆర్ ఆలోచన చేశారా?.. భూమి లేని రైతుకి మేము రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కేటీఆర్ అంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా ఇవ్వమని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం..

**•ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** సివిల్స్ మెయిన్స్ కు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఆదివారం ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఆధ్వ ర్యంలో సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన 20 అభ్య ర్థులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సీఎం రేవం త్ చెక్కులను అందించారు. భట్టి మాట్లాడుతూ.. "మన విద్యార్థులు సివిల్స్ ఇంటర్వ్యూలో పాసైతే అంతకుమించిన ఆనందం ఏముంటుంది. మన అభ్యర్థులు ఎంపిక కావా లని మేమంతా కోరుకుంటున్నాం. ఆర్థిక సమస్య లపై కాకుండా, చదువు మీద దృష్టి పెట్టాలనే ప్రభుత్వ సాయం. 20 మంది ఇంటర్వ్యూకి వెళ్తుంటే మాకు చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

## అందరికీ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



**● పార్టీ అధినేతను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు బిఆర్ఎస్ నేతలు, జీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, మాజీ ఎంఎల్ఎలు, ప్రజా ప్రతినిధులు శనివారం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, రచయిత జూలూరు గౌరీ శంకర్ తెలంగాణ తల్లి పై రాసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కెసిఆర్ ఆవిష్కరించారు. కెసిఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు జి. జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్‌సిలు తాతా మధు, ఎంసి కోటిరెడ్డి, జెడ్‌పి చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎంఎల్ఎలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, గొంగిడి సునితా మహేందర్ రెడ్డి, గ్యాదరి కిషోర్ కుమార్, కందాల ఉపేందర్ రెడ్డి, నల్లమోతు భాస్కర రావు,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నర్సింహా రెడ్డి, పాల్వాయి స్రవంతి, రేగట్టే మల్లిగార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్




## 11 నుంచి 17 వరకు స్కూళ్లకు సంక్రాంతి సెలవులు



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 11 నుంచి 17 సంక్రాంతి పండుగ సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా ఈ నెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో రెండు రోజులు ముందుగానే పాఠశాల విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. ఈ నెల 17 వరకు ఆరు రోజులు బదులకు సెలవులు ఇచ్చారు. తిరిగి స్కూళ్లు 18న ప్రారంభమవుతాయి. అలాగే ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి ఈ నెల 17వ తేదీన జూనియర్ కళాశాలలు తెరుచుకోనున్నాయి.

## మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**- బైక్‌ను ఢీ కొట్టిన లారీ ముగ్గురు మృతి**



# మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**- బైక్‌ను ఢీ కొట్టిన లారీ ముగ్గురు మృతి**

**తొలిఅక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో కూతురు సహా భార్య భర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఓ కుటుంబం బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు కూతురు మృతి చెందింది. ఈ ప్రమాదంలో వారి కుమారుడి కాళ్లపై నుంచి లారీ వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు.గమనించిన స్థానికులు వెంటనే బాలుడిని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోదాడ జడ్చర్ల హైవేపై రోడ్డు ప్రమాదం

**- కాంక్రీట్ మిక్సర్ లారీని ఢీకొన్న కారు**

**- ఇద్దరు మృతి**



**తొలిఅక్షరం/నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామ పరిధిలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి167పై టిప్పర్ లారీని వెనక నుంచి కారు ఢీకొనడంతో ఇద్దరి యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన గణేష్(28), తాంద్ర గ్రామానికి చెందిన కేతమళ్ల రామకోటి(35) గా పోలీసులు గుర్తించారు. మృతులు చారకొండ నుండి స్వగ్రామమైన కొట్రకు తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అతివేగంతో టిప్పర్ లారీని ఓవర్ టేక్ చేయబోతుండగా ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అల్లు అర్జున్‌కు మరోసారి పోలీసుల నోటీసులు



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ఎపిసోడ్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మరో సారి అల్లు అర్జున్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాగా, పుష్ప2 ప్రీమియర్ షోలో తల్లిని పోగొట్టుకొని కిమ్స్ ఆస్పత్రిలో కోమాలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను పరామర్శిం చేందుకు అల్లు అర్జున్ సిద్దమయ్యారు. ఈ మేరకు పోలీసుల అనుమతి కోరారు. దీంతో, పోలీసుల నుంచి సమాధానం వచ్చింది. ఆస్పత్రికి వెళ్లేం దుకు పోలీసులు అల్లు అర్జున్‌కు అనుమతి నిరాకరించారు. ఒక వేళ వెళ్తే, అక్కడ చోటు చేసుకునే పరిణామాలకు బాధ్య త వహించాల్సి ఉంటుం దని స్పష్టం చేశారు. కిమ్స్ ఆస్పత్రికి వెళ్లవద్దని అల్లు అర్జున్ కు రాంగోపాల్ పేట పోలీసులు స్పష్టం చేసారు. అల్లు అర్జున్ పోలీసులు వచ్చిన సమయానికి నిద్ర లేవలేదని చెప్పడంతో మేనేజర్ కు పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అలాగే, పోలీసులు కోర్టు పర్మిట్ లేకుండా అల్లు అర్జున్ ఎక్కడికైనా వెళ్లకూడదని స్పష్టం చేశారు.**చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్వయంగా సంతకం చేసిన అల్లు అర్జున్...** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు హీరో అల్లు అర్జున్ వెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో కేసుకు సంబంధించి ప్రతి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. దీంతో జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు కారులో బయల్దేరి వెళ్లారు. స్టేషన్ రిజిస్టర్‌లో సంతకం చేసిన తర్వాత తిరిగి ఇంటికి బయల్దేరి వెళ్లారు. ఇక ఇదే కేసులో అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన రెగ్యూలర్ బెయిల్ మంజూరు అయింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ వాయిదా పడింది. కోర్టు ఆదేశాలతో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన ప్రతక్ష్యంగా హాజరయ్యారు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లిపోయారు.

# పంచాయతీ ఎన్నికల్లో బీసీ జెండా ఎగరాలి: చిరంజీవులు

**● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:**రాష్ట్రంలో త్వరలో జరుగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ సీట్లలోనూ బీసీ అభ్యర్థులు పోటీచేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం పిలుపునిచ్చింది. ఆదివారం సిటీ శివారులోని ఘట్‌కేసర్ లోని జేకే కన్వెన్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికలు- బీసీల పాత్ర అనే అంశంపై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల పరిణామ క్రమాన్ని ఆయన వివరించారు. ప్రజలతో నిత్యం కలిసి ఉండి వారి విశ్వాసాన్ని చూరగొని ఎక్కువ సీట్లను బీసీలు కైవసం చేసుకునే దిశగా వ్యూహాలు రూపొందించుకోవాలని సూచించారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారినికి మూలం స్థానిక సంస్థలని, ఈ సారి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. శాసమండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి మాట్లాడుతూ బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు బీసీలందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలను ఏకం చేసుందుకు కుల సంఘాల నాయకులు కృషిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, కచ్చితంగా గెలిచే విధంగా వ్యూహాత్మక ఎత్తుగడలు అవలంబి ంచాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో బీసీ నాయకుడు చెరుకు సుధాకర్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కరీంనగర్ జడ్పీ చైర్మన్ తుల ఉమాలతో పాటు పలువురు మాట్లాడారు.

# యూనివర్సిటీ విద్యార్థులకు ఫుల్ మెస్ చార్జీల స్కీం పునరుద్దరించాలి: ఆర్.కృష్ణయ్య

**● ప్రభుత్వ హాస్టళ్ళకు సొంత భవనాలు నిర్మించాలి**

**● ఫీజు బకాయిలు చెల్లించాలి**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:** యూనివర్సిటీలో పిజి తదితర కోర్సులు చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు ఫుల్ మెస్ చార్జీల పథకాన్ని పునరుద్దించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించాలని, నగరంలోని బిసి కాలేజ్ హాస్టల్ లకు సొంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆరట్స్ కాలేజ్ వద్ద జరిగిన బహిరంగ సభలో వేలాదిమంది విద్యార్థులనుద్దేశించి కృష్ణయ్య ప్రసంగించారు.యూనివర్సిటీలో 1994 నుంచి ఫుల్ మెస్ చార్జీల పథకాన్ని ఎత్తి వేసిన తర్వాత బిసి విద్యార్థులు మెస్ బకాయిలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 1994 వరకు ఫుల్ మెస్ చార్జీల స్కీమ్‌ను కొనసాగించారని 1994లో ఈ స్కీముకు పరిమితి విధించారని తెలిపారు. పాకెట్ మనీ ఎత్తివేశారన్నారు. ఏ నాయకుడు ప్రశ్నించకపోవడంతో అదే కొనసాగిందన్నారు. ప్రస్తుతం హాస్టళ్ళలో మెస్ బిల్లులు 30వేల వరకు వస్తుందని, స్కాలర్షిప్ మాత్రం 15వేలు వస్తుందని, మిగతా బ్యాలెన్స్ విద్యార్థులు చెల్లించాల్సి వస్తోందన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకునే సమయంలో బ్యాలెన్స్ డబ్బు కడితే తప్ప సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. రాష్ట్రంలో 300 బిసి కాలేజీ హాస్టల్లో ఉంటే ఒక్కదాని కూడా సొంత భవనం లేదని అన్నారు. ప్రభుత్వ ఆఫీసులన్నింటికీ సొంతభవనాలు కట్టారు, ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్లకు, ఎంఆర్‌ఓ ఆఫీసులకు, పోలీస్ స్టేషన్లకు అన్నింటికీ సొంతభవనాలు కట్టారని కృష్ణయ్య తెలిపారు.బిసి హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేవని, ఇది ప్రభుత్వ బిసి వ్యతిరేక వైఖరినీ తెలుపుతుందన్నారు. హైదరాబాదులోని కొండాపూర్, మాదాపూర్ ప్రాంతాల్లో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి దొరల కార్లు వెళ్లడానికి ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్లు పెద్ద ఎత్తున కట్టారని, వందలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 50 కి.మీ దూరం వరకు వాకింగ్ ట్రాక్‌లు కట్టారని, వాకింగ్ ట్రాకుల మీద ఉన్న శ్రద్ధ, ఎస్‌సి, ఎస్‌టి, బిసిల అభివృద్ధిపై లేదని కృష్ణయ్య విమర్శించారు. హాస్టళ్ళకు స్వంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ప్రయాణీకులకు శుభవార్త

**● సంక్రాంతికి మరో 52 అదనపు ప్రత్యేక రైళ్లు : దక్షిణ మధ్య రైల్వే**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:**సంక్రాంతికి తమ స్వస్థలాలకు వెళ్లే ప్రయాణీకులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త తెలిపింది. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. సంక్రాంతి పండుగ రద్దీకి తగ్గట్టుగా ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ద.మ రైల్వే ప్రకటించింది. ఈసారి సంక్రాంతి కోసం ఇప్పటికే 122 స్పెషల్ రైళ్లను సిద్ధం చేసినట్లుగా తెలిపింది. వాటికి అదనంగా మరో 60 రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు కొద్ది రోజుల క్రితమే సిపిఆర్‌ఓ(దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి) శ్రీధర్ వెల్లడించారు.కాగా వీటికి అదనంగా మరో 52 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు సిపిఆర్‌ఓ వెల్లడించారు. చర్లపల్లి నుండి తిరుపతి, వికారాబాద్ నుండి కాకినాడ టౌన్, కాచిగూడ నుండి తిరుపతి, చర్లపల్లి నుండి నర్సాపూర్, సికిందరాబాద్ నుండి కాకినాడ టౌన్, చర్లపల్లి నుండి కాకినాడ టౌన్, చర్లపల్లి నుండి శ్రీకాకుళం రోడ్, కాచిగూడ నుండి శ్రీకాకుళం రోడ్ తతితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్ళు ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని వివరించింది. ప్రత్యేక రైళ్లు తిరుగు ప్రయాణంలోనూ ఆయా నగరాల మధ్య నడుస్తాయని వెల్లడించారు. . గత ఏడాదితో పోలీస్తే ఈ ఏడాది అధిక సంఖ్యలో స్పెషల్ ట్రైన్లను నడుపుతున్నట్లు వివరించారు. కాగా మరోవైపు ఉన్న రైళ్లకు బోగీలను పెంచే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.**మారిన టెర్మినల్ స్టేషన్‌లు...** పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా అదనపు రైలు సౌకర్యాన్ని క ల్పిస్తున్న దక్షిణ మధ్య రైల్వే మరోవైపు హైదరాబాద్, సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లలో ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు పలు రైళ్ళ టెర్మినల్ స్టేషన్‌లను మార్చుతున్న రైల్వే అధికారులు తెలిపారు. చెన్నై సెంట్రల్‌హైదరాబాద్‌చెన్నై సెంట్రల్ (12603/12604) రైళ్ల టెర్మినల్‌ను హైదరాబాద్ నుంచి చర్లపల్లికి మార్చుతున్నట్లు తెలిపారు. గోరక్‌పూర్‌సికిందరాబాద్‌గోరఖ్‌పూర్ (12589/12590) రైలు టెర్మినల్‌ను సికిందరాబాద్ నుంచి చర్లపల్లికి మార్చారు. కాగా సికిందరాబాద్‌సిర్‌పూర్ కాగజ్‌నగర్‌సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్, గుంటూర్‌సికిందరాబాద్‌గుంటూర్ ఎక్స్‌ప్రెస్, సికిందరాబాద్‌సిర్‌పూర్ కాగజ్ణగర్‌సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇక నుండి చర్లపల్లి స్టేషన్‌లో ఆగనున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 5:**ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు.దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు.కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూర?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు.రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు. రూ. 5,943కోట్ల రెవెన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని తెలిపారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.



# పనికర గ్రామానికి ఏమైంది భయం గుప్పిట్లో ప్రజలు

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలోకి ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామంలో ఎవరైనా ఏదో ఒక కారణంతో చనిపోతే, ఆ తర్వాత వరస పెట్టి పది రోజుల లోపల మరొకరు, మరొకరు ఇలా చాలా మంది చనిపోతూ,ఉంటారని గ్రామస్తులు చెప్పారు. 2025 జనవరి 1న బోళ్ల ఆగయ్య, అనే వృద్ధుడు చనిపోయాడు. నాలుగవ తారీకున చెరుకు సాంబయ్య ,అనే వ్యక్తి చనిపోగా 5వ తారీఖున మూల ఉపేందర్ చనిపోయాడు. ఈ ముగ్గురికి ముందు ఒక చిన్నారి వికలాంగురాలు కూడా చనిపోయింది. అయితే గ్రామంలో ఇది ఆనవాయితీ అని ఈ ఆనవాయితికీ మళ్లీ ఎవరు చనిపోతారో అని భయం గుప్పిట్లో గ్రామ ప్రజలు ఉన్నారు. ఇది కాకతాళీయంగా అయినా ఏదో తెలియని ఆందోళనలో గ్రామస్తులు కొందరు ఉన్నారు.

## వాహన తనిఖీలలో భాగంగా నలభై క్వింటాల పిడిఎఫ్ రైస్ పట్టివేత

- ఎస్సై పిల్లల రాజు





**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 05:** దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామం బస్టాప్ వద్ద వాహన తనిఖీలలో భాగంగా TS 05 UF 89 31 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంలో 40 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యం (పిడిఎఫ్ రైస్ ) తరలిస్తున్న వాహనం ను ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో పట్టివేత నిందితులు సూర్యాపేటకు చెందిన కాసం భద్రయ్య మరియు డ్రైవర్ బానోత్ రమేష్ , ఆత్మకూరు కు చెందినవారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది అని ఎస్సై తెలిపారు.


## ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీ గెజిటెడ్ లెక్చరర్స్



**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 5:** జిల్లా కేంద్రంలోని ఇందిరా నివాసంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంచర్ల రాజేష్, కోశాధికారి నరసయ్య, ఉపాధ్యక్షుడు తిరుపతి, రవీందర్, రాంప్రసాద్, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

# వాహనాల తనిఖీ

**తొలి అక్షరం/టేకుమట్ల, జనవరి 05 :** మండల కేంద్రంలో ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ దాట్ల కుమారస్వామి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలనీ. వాహనాలకు సరైన పత్రాలు ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.. ఏఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ తూల రమేష్, సుమన్, నాగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు



# ఎంఈఓ ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి లేదంటే యంఆర్సినీ ముట్టడిస్తాం

- పిఆర్టియూ మండల సభ్యులు కీసర రమేష్ రెడ్డి లింగాల మహేష్



**తొలి అక్షరం/మరిపెడ జనవరి 5:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి జి.అనితదేవి కెజిబివి లకు వర్కు అడ్జెస్మెంట్ పేరుతో ఒక సంఘానికి చెందిన ఉపాధ్యాయులను ఏకపక్షంగా నియమించడాన్ని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్ లు తీవ్రంగా ఖండించారు.మా సంఘ సభ్యులను కెజిబివిలలో నియమించి కెజిబివి ఉపాధ్యాయినిల దృష్టిలో మా సంఘాన్ని పలుచన చేసి రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఒక ఉపాధ్యాయ సంఘానికి లబ్ది చేకూర్చి మరోక సంఘాన్ని బలహీన పరిచే కుట్రలో భాగంగానే ఈ ఏకపక్ష నిర్ణయానికి ఒడికట్టిందని అన్నారు.కెజీబివి లకు పురుష ఉపాధ్యాయులను నియమించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఒక సంఘానికి చెందిన నాయకుని కనుసన్నలలో పనిచేస్తూ మిగితా సంఘాలను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకుంది అన్నారు. ఇప్పటికైనా యం.ఈ.ఓ. ఏకపక్ష వైఖరి మారకపోతే ఎంఆర్సి ముట్టడికి పిలుపునిచ్చి,యంఆర్సీ ముందు ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తున భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ద

# పాలిటెక్నిక్ లెక్చరర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి5:** నర్సంపేట పట్టణలోని పాలిటెక్నిక్ లెక్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు (పి ఎల్ ఎ) అజ్మీర శ్రీనివాస్ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పాలిటెక్నిక్ కళాశాలను నర్సంపేటకు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు, అంతేకాకుండా పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరిం చారు.నర్సంపేట మరియు చుట్టుపక్కల ప్రాంతంలోని యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెచ్చే లక్ష్యాన్ని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి వివరించిన పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్.ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..పాలిటెక్నిక్ అసోసియేషచౌరవనుఅభినందించి,పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తిస్తామని.నర్సంపేటలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపన నైపుణ్య అభివృద్ధి,ఉద్యోగ అవకాశాల పెంపు,మరియు ప్రాంతీయ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రధాన పాత్ర తప్పక పోషిస్తుందని ఆశిస్తున్నానని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరురు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీలు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు ఆనవాయితీగా కంఠమహేశ్వరుని వనభోజనాలు





**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పుల్ గ్రామంలో గౌడ కులస్తులు ఆనవాయితీగా సంవత్సరానికి ఒక్కసారి వనంలో వంటకు పోవడం, కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. గౌడ సంఘం కుల సర్పంచ్ చింతల వేణుగోపాల్ గౌడ్,ఉప సర్పంచ్ గంగపురి చంద్రమౌళి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడ రుక్మెంధర్ గౌడ్, సారుకోళ్ల పెద్దమనిషి గంగాపురి పెద్ద వెంకన్న గౌడ్ , కొయ్యడ వెంకన్న, బత్తిని ఎల్లయ్య తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులంతా సంక్రాంతి ముందు వనంలో వంటకు వెళ్లే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా ఆనవాయితీని కొనసాగిస్తూ వనభోజనాలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కొర్పోల్ గౌడ సంఘ మాజీ అధ్యక్షులు కొయ్యడ ఐలయ్య, గంగపురి రాము,పులి శ్రీనివాస్, బత్తిని ఎల్లయ్య, కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్, కొయ్యడ రాజు, కొయ్యడ సంతోష్, చింతల యాకన్న, చింతల వీరస్వామి, చింతల నవీన్,కొయ్యడ సంతు, కొయ్యడ పెద్ద వెంకన్న, కొయ్యడ వీరయ్య, కొయ్యడ బిక్షం, చిన్న కొర్పోల్ గౌడ సంఘ సభ్యుల అటెండర్ ఎలుక వెంకన్న, ఎలుక సారయ్య లు పాల్గొన్నారు.



# తొర్రూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

- స్కూల్ కరస్పాండెంట్ ఏ దేవేందర్ రెడ్డిని సన్మానించిన శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 05:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని శనివారం నిర్వహించిన తొర్రూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో స్కూల్ కరస్పాండెంట్ ఏ దేవేందర్ రెడ్డిని సన్మానించిన శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ స్కూల్ మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ముందు తరాలలో ఈ స్కూల్ ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తును రావాలని ఆ భగవంతుని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ సంస్థ కార్యకర్తలు జనరల్ సెక్రటరీ పి శ్రీనాథ్, ప్రచారక్ టి సతీష్, కన్వీనర్ పి ఉప్పయ్య స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కరాటే పోటీలో సత్తా చాటిన మరిపెడ బంగ్లా యువకుడు

- రేసు సత్తిరెడ్డి కుమారుడు రేసు యువనీత్ రెడ్డి





**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 5:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రేసు సత్తిరెడ్డి కుమారుడు ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకి ఎంపిక అయ్యారు గత కొద్ది రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు జిల్లాలో జరిగిన నేషనల్ భూడోకాన్ 42వ కరాటే పోటీల్లో పాల్గొని కాటా కేటగిరిలో విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు ఇప్పుడు హైదరాబాదులో జరిగిన పోటీలో కూడా గెలిచి విజయం సాధించి ఒక సిల్వర్ పథకం ఒక బంగారు పతకం గెలిచుకున్నారు ఈ సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన యువనీత్ రెడ్డిని దీక్షిత తన్వి సంధ్య సిద్దు శ్రేష్ట హార్విక యామిని హప్సలు సాయిప్రానమ్మల ను తల్లిదండ్రులకు స్కూల్ కి మంచి పేరు తీసుకువచ్చారు అంటూ అభినందించారు అదేవిధంగా స్కూల్ కి మాత్రమే కాదు రానున్న రోజుల్లో ఇంకా బాగా కష్టపడి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి అన్నారు ఆ విధంగా విద్యార్థులను ముందుకు తీసుకెళ్తాం అన్నారు.

## కేసముద్రంలో " మస్త్ మజా" మహిళల హవా





**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 5:** మహబూబాద్ జిల్లాకేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం దూరదర్శన్ (డిడి యాదగిరి) వారి ఆధ్వర్యంలో 'మస్త్ మజా! కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానీక హరిహర గార్డెన్లో జరిగిన కార్యక్రమం.. ఉదయం నుంచి రాత్రి వరకు ఆటలు, పాటలు, నృత్యాలు, వివిధ కళారూపాలు – ఆకట్టు కుంది. " శ్రీలక్ష్మి గణాపతి కిట్టి క్వీన్స్ ఆధ్వర్యంలో బలే బలే బంతి, చల్లచల్లని ఐస్క్రీమ్ ఎత్తర జెండా, చాటలో బంతి. ఫైండింగ్ నంబర్స్, పాటలు, కోలాటాలు డ్యాన్సులు తదితర కార్యక్రమాలలో 50 మంది మహిళలు పాల్గొని ఉత్సాహంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో కిట్టి క్వీన్స్ ప్రతినిధులు శ్రీరాం సుమలత, రాయబారపు కోమలత, ఉమా సంగీత రాణి దూరదర్శన్ కార్యక్రమ నిర్వాహకులు ముండురీర్ గీత, గుండు– శ్రీనివాస్, యాంకర్ శైలేష్,.కృష్ణ మూర్తి , మురళి , వంశీ, ఉదయ కుమారి, శ్రీనివాస్, అహ్మద్, రాజేంద్రప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

# అయ్యో పాపం "అరుణ"

- సీపీఐ పార్టీ ఆఫీస్ బాయ్ రమేష్ సతీమణి అరుణ మృతి చాల బాధాకరం..
- నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి..

**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 5:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ బాయ్ రమేష్ సతీమణి మృతి చాలా భాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి విచారం వ్యక్తం చేశారు.ఆదివారం నెల్లికుదురు మండల కేంద్రంలో అరుణ స్వగృహంలో అంత్యక్రియలు నిర్వహించారు.రమేష్ సతీమణి అరుణ మరణవార్త విషయం తెలుసుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి అజయ్ సారథి నియోజక వర్గ కార్యదర్శి అజయ్ సారథిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆ ధైర్య పడవద్దని గుండె నిబ్బారంగా ఉండాలని రమేష్ ను ఓదార్చారు. మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి, బిసి రాజ్యాధికార సమితి మండల మూడుఅధ్యక్షులు వరిపల్లి ఉప్పలయ్య, చిర్ర వెంకన్న,పెరుగుకుమార్, రిషన్ పల్లి నవీన్,వీరవెల్లి రవి ఎండీ మహమూద్, అనీష్,విజయ్,అనిల్ బైరగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కమీషన్‌ను ఏర్పాటు చేయాలి



**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 5:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం రోజున కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి గారు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులందరికీ నివాస స్థలాలను కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఫించన్ మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కమీషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.**రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణాలు:-** తెగబడి కొట్లాడి తెలంగాణను సాధించుకున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 350 మందికే కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాటయోధులను మరిచిపోయారని, తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని విమర్శించారు.భారత స్వాతంత్ర్య పోరాట సమరయోధులను గుర్తించి, గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారని, అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం కూడా జరిగింది. కానీ 1969లో మొదలై 2014 వరకు సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారిని పోరాటయోధులుగా నేటికీ గుర్తించకపోవడం విచారకరం అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాగ్ధానాలు, ఎన్నికల మేనిఫెస్టో అంశాల ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి తద్వారా ఉద్యమకారులను గుర్తించాలని, గౌరవప్రదంగా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో నష్టపోయిన వారికి, ఇతర కళాకారులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఉద్యమకారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు జైసింగ్ రాథోడ్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం, పి.సి.సి. సభ్యులు దస్రునాయక్, తాజా మాజీ సర్పంచులు భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, ఉద్యమకారుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్పూరపు మురళి, మహమ్మద్ అంకూస్, ఏల్పుగొండ మధుకర్, ఒర్రె యాకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేందర్, మందుల పరశురాములు, షేక్ ఇమామ్, ఫైండ్ల యాకయ్య, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ఆర్యవైశ్య మహా సభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గందే సురేష్ గుప్తాను సన్మానించిన ఎమ్మెల్యే





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి05:** హైదరాబాద్ లోని చంపాపేట్ లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహా సభ, మహిళ సభ, యువజన సంఘం, వాసవి సేవా దళ రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవము కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా ను సన్మానించారు.షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, శంషా బాద్ గణేష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, జగదీశ్వర్, కల్వ యాదగిరి, ఉప్పల శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్, రాహుల్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుక...



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) జనవరి 5:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మ నగర్ కాలనిలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండీ పాషా అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిధులుగా వి హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ,వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గడ్డం కాశిం జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అందులకు వెలుగు నింపిన గొప్ప మహానుభావుడు లూయిబ్రెయిల్,ఆయన రచించిన విధానాన్ని అందులు ప్రపంచానికి చాటి చెప్పాలని, అదేవిధంగా అందులకు అక్షరాన్ని అందించి వికలాంగులకు గొప్ప దేవుడిగా ఉన్నాడని అందరూ లూయి బ్రెయిలీ ఆలోచన విధానాన్ని ఉనికిపుచ్చుకొని ప్రజా పోరాటం, హక్కుల కోసం పోరాడాలన్నారు.వి హెచ్ పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలగోల వెంక న్న, మహిళా జిల్లా అధ్యక్షురాలు మంజుల, జిల్లా అధికార ప్రతినిధి భూక్యా వెంకన్న,జిల్లా ఉపా ధ్యక్షుడు జెరిపోతుల నారాయణ, జిల్లా కార్యదర్శి భైగల్ల సహదేవుడు, కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రుద్ర తిరుపతి,జిల్లా నాయకులు కొట్టెం వెంకటేశ్వర్లు,జిల్లా బుడిగ శ్రీరాములు,గుర్రం ప్రభాకర్,దొంతూ వెంకన్న, శ్రావణ్, చెవుల వెంకన్న,జలేంద్రచారి తదితరులు పాల్గొన్నారు,

## షాద్ నగర్ లోని రాం మందిర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యూస్ వరల్డ్ అండ్ పార్లర్ షాప్ ప్రారంభోత్సవం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** శరీర దారుఢ్యానికి, మానవ ఆరోగ్య సంరక్షణకు, శరీర సమతుల్యతను పాటించడానికి పండ్లు మరియు పండ్ల రసాలు ఎంతో ఉపయోగపడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని రామ్ మందిర్ రోడ్లో నూతనంగా ప్రారంభిస్తున్న జూస్ వరల్డ్ అండ్ పార్లర్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వ్యాపారాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జ్యూస్ వరల్డ్ ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి తో జీవించాలని అప్పుడే ఆర్థిక అభివృద్ధి జరిగి యువత కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ యుగేందర్ బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, శివచారి, షాప్ యాజమాన్యం శివ,ల్ శ్రీను లకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాగు నీరును విడుదల చేసిన నర్సంపేట ఎమ్మెల్యే

- వేలాది మంది రైతుల చిరకాల కోరిక తీర్చడమే నా ధ్యేయం
- 220 కోట్లతో పాకాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదన
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి,5:** నియోజకవర్గంలో ఖానాపురం మండలం కేంద్రంలో పాఖాల చెరువు రబీఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన నర్సంపేట ఎమ్మెల్యేదొంతిమాధవరెడ్డి. పాకాలచెరువు కింద రభీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలియజేశారు (యాసంగి) రబీ పంటకు నీరు అందించేందుకు పాకాలచెరువు తూముల కు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం తూముల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..ఈ రబీ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని, దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులు పాటు మోటార్ల ద్వారా నీటిని సాగులకు సరఫరా అందించాలనే సంకల్పంతో 10 రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తున్నమని అన్నారు. దాదాపు 220 కోట్లతో పాఖాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణ మరమ్మత్తుల కు ప్రతిపాదన పంపించండం ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని వచ్చే సిజన్ వరకు పనులకు ప్రారంభించు కోవ డం.జరుగుతుంది అని వేలాది మంది రైతుల.చిరకాల కోరిక తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భం గా రైతులకు ఎమ్మెల్యే వర్షాకాలం మొదలువచ్చే తుపాను ప్రభావం వలన ఇబ్బంది కలగకుండా తక్కువ రోజుల పంటగల విత్తనాల్ని వారి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు ప్రజా ప్రతినిధు లు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనిది

- వాలీబాల్ క్రిడలకు ముఖ్య అతిధులుగా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులకు ఆహ్వానం



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి05:** రంగారెడ్డి జిల్లా,కొందుర్గ మండలం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న 18వ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా రావలసిందిగా కేశంపేట మండల్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులను ఆహ్వానించిన కొందుర్గ వాలీబాల్ ఆర్గనైజర్స్ జిల్లెల్ల ప్రవీణ్,బండమీది నిరంజన్గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడలకు ప్రతి సంవత్సరం వారు చేస్తున్న ఆర్థిక సహాయం మరువలేనిది.తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులకు కొందుర్గ మండల ప్రజలు తరఫున మరియు క్రీడాకారుల తరఫున యూత్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

## మనత్వాన్ని చాటుకున్న ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి5:** ఐనవోలు తహసిల్దార్ కె.విక్రమ్ కుమార్ మానవత్వాన్ని చాటుకుని ఆర్థిక సహాయం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకలో గతంలో వీఆర్వో గా పనిచేసిన వెంకటమ్మ జిసిసి కి బదిలీ కాగా ఇటీవల ఆమె భర్త మరణించడంతో ఆర్థిక ఇబ్బందులు ఉండగా, ఆమెకు రెండు సంవత్సరాలనుండి జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్ (గతంలో పినపాక తహసీల్దార్ ) వారి స్వగృహం వెళ్లి 15 పదిహేను వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వన్ని చాటు కుని పలువురి ప్రశంశ లు పొందుతున్నారు.ప్రస్తుతం ఆ కుటుంబం ఆర్థికంగా దీన స్థితిలో ఉన్నందున మిగిత దాతలు చేయూత ఇచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.మొబైల్ ఫోన్ పే 8367547030,వైష్ణవి లకు ఆర్థిక అందించగలరనీ తహసీల్దార్ కోరారు.

## కరీంనగర్- జగిత్యాల రోడ్డుపై యాక్సిడెంట్

**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 5:** కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి మల్యాల మండలం ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఎదురు ఎదురుగా ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. కారు ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/జగిత్యాల, జనవరి 5:** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 15 మంది పేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం వారికి కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అండర్ 19 పోటీల్లో ప్రతిభ కనబరిచిన మండల విద్యార్థి



తొలి అక్షరం/టేకుమట్ల, జనవరి 5 : ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన అండర్ 19 సైక్లింగ్ రేస్ ఛాంపియన్ షిప్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలానికి చెందిన హాసిని కాంస్య పతకం సాధించిందనీ మేనేజర్ జ్యోతి తెలిపారు. మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ టేకుమట్ల లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన వెన్నంపల్లి హాసిని మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతుంది. విద్యార్థి కి కాంస్య పతకం సాధించడం చాలా సంతోషకరం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సైక్లింగ్ జట్టు కోచ్ కే మమత, మేనేజర్ కే జ్యోతి విద్యార్థి హాసిని నీ అభినందించారు.

## కోడి పందాలు ఆడుతున్న స్థావరాలపై దాడి

### - 8 మంది అదుపులోకి, 4570 నగదు స్వాధీనం: ఎస్ఐ ఉమాసాగర్

తొలి అక్షరం/వెల్గటూర్, జనవరి 05 : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామ శివారులో లోని చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్నా నమ్మదగిన సమాచారం మేరకు వెల్గటూర్ ఎస్.ఐ. ఆర్.ఉమ సాగర్ మరియు సిబ్బంది కలిసి దాడి చేయగా అక్కడ కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మందిని పట్టుకోవడం జరిగింది, వారి వద్ద నుండి 4570 నగదు రూపాయలను,3 కోడి పుంజులు,8 కోడి కత్తులు, 7 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని 8 మందిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్.ఐ తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా కోడిపందాలు,పేకాట ఆడిన ,బెట్టింగ్ కార్యకలాపలు పాల్పడిన చట్టప్రకారం కఠిన చర్య తీసుకోబడును.

## మాదిగ మహా దండు ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బానిష్

### - వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షునిగా రామిల్ల రాజేందర్



తొలి అక్షరం/వెల్గటూర్, జనవరి 05 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ మాదిగ మహా దండు ఇన్చార్జిగా గాజుల బానేష్ ను, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షునిగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామిల్ల రాజేందర్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు తెలంగాణ మాదిగ మహా దండు సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ రేణిగుంట నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు కుషన పెల్లి దుర్గయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల శాఖ అధ్యక్షులు చొప్పదండి రాములు, గాజుల నరేష్, దూడ పవన్, మ్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలపై సమరమే శరణ్యం..!!

### • 7న నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయండి • కార్యకర్తలకు సిపిఎం పిలుపు





తొలి అక్షరం/నెల్లికుదురు(మహబూబాబాద్)జనవరి 5: ఎన్నికల్లో అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి అమలు చేయడం లో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఇక సమరమే శరణ్యం అని సిపిఐ జిల్లా కమిటీ పిలుపు నిచిచింది. ఆదివారం మహబూబాబాద్ పట్టణలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాధుల శ్రీనివాస్ సూర్నపు సోమయ్య,ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి వాటి పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గ్యారెంటీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను పరిమితూల మేరకే అమలు చేసిందని అవి కూడా అందరికీ అందే పరిస్థితిలో లేవని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా అధికారంలో ఉండి రాష్టాలకు రావలసిన నిధులను పక్కదారి మల్లించి నిరుద్యోగ యువతను ఉద్యోగలు ఇవ్వకుండా మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని ఆర్థిక పరిస్థితులతో దేశం వెనుకబడిపోయిందని అన్నారు.దేశంలో కొత్త డ్రామా జమిలి ఎన్నికలు అని నేపథ్యంతో రాష్ట్రాల హక్కులను హరించే బిల్లులను పార్లమెంట్లో తీసుకొచ్చి క్రూరత్వం కనబరుస్తుందని. ఇలాంటి స్వార్థ రాజకీయ పాలన వల్ల దేశానికి నష్టం వాటిల్లుతుందని చెప్పారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 500వందల కోట్ల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ,మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఉన్నటువంటి సమస్యలమీద సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల మీద ఇంటింటి సర్వే కార్యక్రమం 2024డిసెంబర్ 8 నుంచి 20వ తారీకు వరకు నిర్వహించిన సర్వేలో ప్రజలు ఎదురుకుంటున్న స్థానిక ప్రజా సమస్యలను గుర్తించిందని ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తారీఖున పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు ముందు మహాధర్న కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు భారీ ఎత్తున హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ ఎర్ర జండా ఎప్పుడు ముందుటుందని ప్రభుత్వం మెడలు వంచి ప్రజల సమస్యలు అయ్యంత వరకు పోరాటం చేస్తుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ ఏరియా శాఖ కార్య దర్శి లు అన్వేష్..ఉమారాణి అనూష.గోపీచంద్.. శ్రావణి.. తేజ వత్ నీలా.. బేబీ.. కాలనీ ప్రజలు తదితరులు భారీగా పాల్గున్నారు.

# మార్షల్ ఆర్ట్స్ అంటే మనల్ని మనం రక్షించుకోవడానికి ఉపయోగపడే ఒక టెక్నిక్

### • పదిమందిని కొట్టడానికి కాదు... పదిమంది వల్ల రక్షించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ • కింద పడ్డ ఒక క్షణంలో మీదికి లేవడానికి ఉపయోగపడేది మార్షల్ ఆర్ట్స్ • నేను జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను అన్నింటిని సాధ్యపరిచిందే మార్షల్ ఆర్ట్స్ • మార్షల్ ఆర్ట్స్ విలువ ఇప్పుడు అందరికీ తెలుస్తుంది • ఇప్పుడు మహిళలు కూడా మార్షల్ ఆర్ట్స్ గురించి మాట్లాడుతున్నారంటే వాటి విలువ తెలుసుకోండి • మా అమ్మానాన్న దీవనే నాకు స్ఫూర్తి • నేను ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఇప్పటికీ నిలబడ్డానంటే దాన్ని స్ఫూర్తి కేవలం మార్షల్ ఆర్ట్స్ మాత్రమే • డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రంలో నుండి పూర్తిగా తరిమి వేయాలి • 38వ ఆల్ ఇండియా కరాటే కుంఫు చాంపియన్షిప్ టోర్నమెంట్ లో సినీ హీరో సుమన్










తొలి అక్షరం,షాద్ నగర్,జనవరి05: మార్షల్ ఆర్ట్స్ లో చీఫ్ మాస్టర్ మల్లేష్ యాదవ్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన నాతో పంచుకున్న జ్ఞాపకాలు నాతో మాట్లాడిన మాటలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని మార్షల్ ఆర్ట్స్ లో ఆయనకున్న నిబద్ధత ఇప్పటికీ నాకు జ్ఞాపకం ఉన్నాయని, ఈ టోర్నమెంట్ లో ఇప్పటికీ ఆయన ఆత్మ ఇక్కడే సంచరిస్తూ ఉంటుందని సినీ నటుడు హీరో సుమన్ అన్నారు. 38వ ఆల్ ఇండియా కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినీ నటుడు హీరో సుమన్ జ్యోతి ప్రజ్వలన గావించి టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. టోర్నమెంట్ పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హీరో సుమన్ ను టోర్నమెంట్ నిర్వాహకులు సాయినాథ్, ఉత్తేజ్ లు ఘనంగా ఆహ్వానం పలికి స్వాగతించారు. అనంతరం మాట్లాడుతూ కీర్తిశేషులు మల్లేష్ యాదవ్ తో తనకున్న అనుబంధాన్ని పెనువేసుకుంటూ, తను ఎప్పుడు కోరిన మల్లేష్ యాదవ్ తన మాట తీసివేయలేదని తను కోరిన విధంగానే చిల్డ్రన్స్ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థను స్థాపించాడని, ఈ టోర్నమెంట్లో ఆయన ఆత్మ ఇప్పటికే తిరుగుతుందని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహిళలు కూడా మార్షల్ ఆర్ట్స్ పట్ల ఎంతో అద్భుతంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడే విధానాన్ని బట్టి మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు. తను 11 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు మా అమ్మ తనను మార్షల్ ఆర్ట్స్ లో జాయిన్ చేసిందని అప్పుడు నాకు దీని విలువ తెలియదని, తదనంతరము మార్షల్ ఆర్ట్స్ ప్రాముఖ్యత తెలిసి తాను ఎంతో ఎత్తుకు ఎదిగానని, ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా మార్షల్ ఆర్ట్స్ అనేది మనకు సహాయపడుతుందని, తాను ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కూడా ఇప్పుడు సమాజంలో నిలబడ్డానంటే దానికి మార్షల్ ఆర్ట్స్ ముఖ్య కారణమని తెలియజేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మార్షల్ ఆర్ట్స్ పై ప్రభావం చూపుతుందని దానిని దూరంగా తరిమేయాలని సూచించారు. సినీ నటుడు హీరో సుమన్ టోర్నమెంట్ కు విచ్చేసిన మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులందరితో గ్రూపుల వారీగా ఫోటోలు దిగి వారినందర్నీ సంతృప్తి పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విలువలను పసిగట్టి సహాయ సహకారాలు అందించిన నందరం అశోక్ యాదవ్ పొగుడుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్లేష్ యాదవ్ స్థాపించిన యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ కు ఫౌండర్ సెక్రటరీగా తనను నియమించినందుకు, ప్రతి కార్యక్రమంలో తనను పాల్గొనేలా చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు హీరో సుమన్ తో పాటు అతిథులు ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి , టిఆర్ఎస్ యువనాయకుడు నందారం అశోక్ ,చీఫ్ ఆర్గనైజర్ సాయినాథ్, ఉత్తేజ్ మరియు కరాటే మాస్టర్స్, వాలంటీర్స్, కరాటే క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం నందారం అశోక్ యాదవ్

### • నందరం అశోక్ యాదవ్ అందించిన సేవలు వెలకట్టలేనివి • గుడికి గాని బడికి గాని ఏ కార్యక్రమానికైనా విరాళాలు ఇచ్చే దాత నందారం అశోక్ యాదవ్ • 38వ ఇండియా లెవెల్ కరాటే కుంఫు ఛాంపియన్షిప్ పోటీలలో ప్రత్యేక అతిథి సినీ హీరో సుమన్






తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి05: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో జరుగుతున్న 38వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరెక్ట్ ఛాంపియన్షిప్ 2025 పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన సినీ హీరో సుమన్ మాట్లాడుతూ నందారం అశోక్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. ఒక యువకుడైనప్పటికిని గుడికి బడికి, పట్టణంలోని అనేక కార్యక్రమాలకు తన వంతు సేవగా సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న నందారం అశోక్ యాదవ్ మంచి మనసున్న వ్యక్తిని కొనియాడారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కరాటే పోటీలు ఆత్మ రక్షణ కోసం నేర్చుకునేటువంటివని అలాంటి ఆత్మ రక్షణ పోటీల ఛాంపియన్షిప్లు షాద్నగర్లో జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పోటీల నిర్వహణకు పోటీల నిర్వహణకు నేనున్నానని ధైర్యం ఇస్తూ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందించి, కరాటే కుంగ్ ఫు నేర్చుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తున్నటువంటి నందారం అశోక్ యాదవ్ ఈరోజే కాకుండా మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజంలో తన వంతు పాత్ర పోషించి మంచి పేరు సంపాదించుకోవాలని సుమన్ ఈ సందర్భంగా తెలిపారు. అతిథులు ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్, టిఆర్ఎస్ యువనాయకుడు నందారం అశోక్ ,చీఫ్ ఆర్గనైజర్ సాయినాథ్,ఉత్తేజ్ మరియు కరాటే మాస్టర్స్, వాలంటీర్స్, కరాటే క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.



## యూట్యూబ్ ఉత్తమ నటుడిగా బయ్యారం వీరన్న



**తొలి అక్షరం/బయ్యారం, జనవరి 5:** నిత్యం సామాజిక స్పృహ తోపాటు , ఆహ్లాదకర పాటలు రాస్తూ, పలు కళా వేదికలలో ప్రదర్శించేవారు. ఇవే కాకుండా వినూత్నంగా చిన్న చిన్న షార్ట్ ఫీలిమ్స్ ద్వారా యూ ట్యూబ్ లో ఉత్తమ నటుడిగా పరిచయమై నేడు లక్షలాది వ్యూస్ తో యూట్యూబ్ ఛానెల్లలో మంచి పేరు పొందుతూ బయ్యారం వీరన్న తను స్థాపించిన బయ్యారం వీరన్న క్రియేషన్స్ ద్వారా చేస్తున్న నటనకు గాను ఉత్త మ నటుడిగా యూట్యూబ్ ఛానల్ హైదరాబాద్ కు చెందిన ఒక ప్రముఖ సంస్థ ఆదివారం కరీంనగర్ పిఎమ్ కన్వెన్షన్ హాలులో యూట్యూబ్ ఉత్తమ నటుడుగా అవార్డు వచ్చినట్లు తెలిపారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**తొలి అక్షరం/గంగాధర, జనవరి 5 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం, స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్రంలోజరుగుతున్న అభివృద్ధిని చూసి కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్న బి ఆర్ ఎస్ నాయకులు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెప్పినారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ శరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు...

### - టియుడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్

**తొలి అక్షరం/కురవి, జనవరి 05:** మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, డాక్టర్ దడిగల శరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, టియుడబ్ల్యూజే ఐజేయు కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నారాయణ రాజేందర్, కురవి, సీరోలు మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు.





## చిట్యాల ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు: ప్రిన్సిపాల్ మేకల రమేష్




**తొలి అక్షరం/చిట్యాల, జనవరి 5:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల/ కళాశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఆరో తరగతిలో వందకు వంద సీట్లు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు,ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని చిట్యాల మండలం లో ఉన్నటువంటి వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విశాలమైన గదులు ప్రశాంత వాతావరణము కంప్యూటర్ డిజిటల్ క్లాసులు ల్యాబ్ సౌకర్యం అటల్ టింకర్ ల్యాబ్లు విశాలమైన క్రీడ మైదానము పిల్లలను నైతిక విలువలు పెంపొందించేందుకు అనేక రకములైన ఆటల పోటీలు, క్విజ్ కాంపిటీషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని పేర్కొన్నారు నాణ్యమైన విద్య బోధన ఆంగ్ల మాధ్యమంలో.అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారని ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు 9,10 విద్యార్థినులకు ప్రత్యేకంగా హాస్టల్ సౌకర్యం కలదని అన్నారు దరఖాస్తులు ఈనెల ఆరో తారీకు నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరిస్తారు బీసీ ఎస్సీ ఎస్టీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థిని విద్యార్థులకు 125 రూపాయల ఫీజు ఓసి విద్యార్థులకు 200 ఫీజు ఉంటుందని అన్నారు వివరాలకు..telanganams. cgg. gov. in సంప్రదించాలని కోరారు

## పాఖల చెరువు రబీకి సాగునీరు విడుదల

- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి








**తొలి అక్షరం/ఖానాపురం, జనవరి 05:** పాఖాల చెరువు రబీ ఆయకట్టుకు సాగు నీరును విడుదల చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.పాఖాల ఆయకట్టు రైతులకు రబీ సాగుకు పూర్తి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి,పాకాల చెరువు కింద రబీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. (యాసంగి) రబీ పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం తూముల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు ఏదైతే దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులు పాటు మోటార్ల ద్వారా నీటిని పోయించలనే సంకల్పంతో 10 రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తున్నమని అన్నారు. దాదాపు 220 కోట్లతో పాఖాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించండం ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని వచ్చే సిజన్ వరకు పనులకు ప్రరంభించుకోవడం జరుగుతుంది అని వేలాది మంది రైతుల.చిరకాల కోరిక తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే వర్షాకాలం మొదలు వచ్చే తుపాను ప్రభావం వలన ఇబ్బంది కలగకుండా తక్కువ రోజుల పంటగల విత్తనాల్ని వారి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల అధికారులు మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్ రావు , నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,నర్సంపేట సీనియర్ నాయకులు ఓర్సు తిరుపతి, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వింటర్లో లైట్ బీర్స్ ఇవ్వలేదని ఘరమైన యూత్ ...

- వైన్ షాపులో లైట్ బీర్లు అమ్మడం లేదని వైన్ షాప్ షెట్టర్ బంద్ వేసిన వినియోగదారులు...







**తొలి అక్షరం/బయ్యారం,జనవరి 5:** మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో కనకదుర్గ వైన్స్ షాప్ వద్ద ఆదివారం మద్యం ప్రియులు వెళ్లగా, వారికి కావలసిన లైట్ బీర్లు లేవని తెలుపడంతో మద్యం షాప్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మద్యం ప్రియులకు , వైన్ షాప్ సిబ్బందికి మధ్య వివాదం జరిగింది.దీనితో షాపు సెట్టర్ కిందకు లాగి కావలసిన మధ్యాన్ని వైన్ షాపులో ఉంచాలని డిమాండ్ చేశారు. వైన్ షాపులో అన్ని రకాల బ్రాండ్ల నిలువలు ఉంచకుండా గోడౌన్ లలోనే స్టాక్ ఉంచుకొని స్టాక్ లేదని ఉన్న మొత్తం మద్యం బెల్ట్ షాపులకు మద్యం బాటిల్లకు స్టిక్కర్లు వేసి తరలిస్తున్నారని, మద్యం స్టాక్ రూములలో బ్లాక్ చేసి వినియోగదారులకు కావలసిన మద్యాన్ని వైన్ షాప్ లో ఉంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనకదుర్గ వైన్ షాప్ వెనుక ఉన్న గోడౌన్ పరిశీలించగా అందులో అన్ని రకాల మద్యం బాటిల్స్ నిల్వ ఉండడం చూసి మద్యం ప్రియులు మరింత ఆగ్రహానికి లోనయ్యారు.స్టోర్ రూంలలో మద్యంను వైన్ షాపుల సిండికేట్ దారులు బ్లాక్ చేసి ,ఆటోలలో మండలంలోని అన్ని బెల్టు షాపులకు తరలిస్తూ అధిక ధరలకు అమ్ముతూ క్యాష్ చేసుకుంటున్నారు. మద్యం ప్రియుల బెల్టు షాపులకు పరోక్షంగా వెళ్లే విధంగా వినియోగదారుల జేబులను గుల్ల చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆబ్కారి శాఖ వీటిపై దృష్టి పెట్టి మద్యం సేవించే వారికి కావలిసిన మద్యం వైన్ షాప్ లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని లేని ఎడల స్థానిక ప్రజల సహకారంతో వైన్ సిండికేట్,మద్యం సరఫరా చెయ్యకుండా మూసి వేసే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.దీనిపై ఆప్కారి సీఐ చిరంజీవి ని వివరణ కోరగా స్పందించ లేదు.

## VEWA నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను ఆవిష్కరించిన సూడా చైర్మన్



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్,జనవరి 05:** ఈరోజు VEWA విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కరీంనగర్ సిటీ కాంగ్రెస్ కార్యాలయం నందు కరీంనగర్ జిల్లా VEWA క్యాలెండర్ ఆవిష్కరించినారు. ఇట్టి కార్యక్రమం నందు VEWA జిల్లా అధ్యక్షులు గద్దె జగదీశ్వర చారి జిల్లా అధ్యక్షులు కడార్ల రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రవీందర్ , జిల్లా కోశాధికారి వడ్లూరి రాజేశ్వర్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కట్టా రవీంద్ర చారి, కొమురోజు కృష్ణ జిల్లా అసోసియేటెడ్ సభ్యులు కత్తురోజు రమేష్ , రంగు వేణు , కందుకూరి శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ ఐల రవీందర్ అనసూయ నాగభూషణం సెక్రెటరీ కనపర్తి దివాకర్ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రవీందర్ , జాయింట్ సెక్రెటరీ చిలుముల రాజబ్రహ్మం, వెలిచాల వెంకటస్వామి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజకుమార్ చొప్పదండి శ్రీనివాస్ ,కరీంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్దపేట రాజు కరీంనగర్ డివిజన్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గజ్జెల నరేందర్ వైస్ ప్రెసిడెంట్ కందుకూరి ప్రసాద్ పబ్లిసిటీ కరీంనగర్ డివిజన్ పబ్లిసిటీ సెక్రెటరీ ఇనుగంటి మునిందర్ కరీంనగర్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ, కట్ట శ్రీధర్, రంగు జగదీశ్వర చారి జాయింట్ సెక్రెటరీ మండల శ్రీనివాస్ ఈసీ మెంబర్ చెల్పూర్ రమేష్ చొప్పదండి నవీన్ కుమార్ నాగుల మల్యాల రాజు కాసర్ల ప్రశాంత్ కృష్ణరాజు పెండట వేణుగోపాల్ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. జిల్లా అధ్యక్షులు జగదీశ్వర చారి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు.

## మాల జర్నలిస్టుల ఐక్యతే ఎంజెప లక్ష్యం...

- ప్రభుత్వం మాల జర్నలిస్టులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ఎంజేప ఆత్మీయ సమ్మేళనంలో అధ్యక్షుడు నారమల్ల విజయ్



**తొలి అక్షరం/కరీంనగర్, జనవరి 0 5 :** మాల జర్నలిస్టుల ఐక్యతే ఎంజేప లక్ష్యమని మాల జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు నారమల్ల విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఫిలిం భవన్ లో మాల జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంజెప అధ్యక్షుడు నారమల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం మాల జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో మాల జర్నలిస్టులు రాష్ట్రంలోని జర్నలిస్టుల అందరి తరుపున న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలనుండి పలు పత్రికల్లో పని చేస్తున్న మాల జర్నలిస్టులకు, ప్రభుత్వ పథకాలను అందించాలని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, గృహ నిర్మాణాల్లో ప్రత్యేక వాటాను కేటాయించాలని కోరారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్నారు. త్వరలోనే ఎంజేయే భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎంజెప నూతన అడ్హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎంజెప నూతన అధ్యక్షులుగా నారమల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జె రాజు, కాయిత శంకర్, ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, సహాయ కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రాకం కరుణాకర్, కొంపెల్లి శాంతి కుమార్, రాకం సుమన్, చంటి నవీన్,అరుణ్ కిరణ్, తీగల శ్రీనివాస్, తాడం రాజ్ ప్రకాష్, దర్మేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లక్ష డప్పులు వెయ్యి గొంతులు మొగబోతున్నాయి..







**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, జనవరి 0 5:** ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డబ్బులు, వెయ్యి గొంతుల హైదరాబాద్ లో జరిగే మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు, లక్ష డబ్బుల కళా బృందానికి ఘనంగా స్వాగతం పలికి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల అధ్యక్షులు దొబ్బల బాబు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రామంచ భరత్ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహొత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30 సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు,లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)బోయిని సమ్మయ్య మాదిగ, కళామండలి మహిళా నాయకురాలు దండు వరలక్ష్మి మాదిగ సౌందర్య మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కాథ మల్లన్న మాధిగ (MSF) జిల్లా అధ్యక్షులు చెంచల నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎడెల్లి సంపత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లాల రమేష్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు ఆది మల్లన్న మాదిగ ఎమ్మార్పీఎస్ చిగురు మామిడి మండల నాయకులు జిల్లాల నాంపల్లి మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకము గంగ నరేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.